# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారం, మార్చి 15, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- IV నంబరు -- 2

శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 25

**THURSDAY, THE 15th MARCH, 2012**

**13 L.A. IX SESSION, VOL— IV No. - 2**

**25 - Phalgun, 1933 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |

శ్రీ సూరజ్ బహదూర్
శ్రీ కె. రాజ్ కుమార్
శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
శ్రీ ఎస్. రామ నరసింహం

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(9వ సమావేశం : ఇరవైయ్యవ రోజు)**

**గురువారం, మార్చి 15, 2012**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాలను చర్చకు అనుమతించుట గురించి

2. నక్షత్రపు గురుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమం

4. 2012-13 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ (బడ్జెట్) పట్టిక

గ్రాంట్ల కొరకు అభ్యర్ధన

5. కోత తీర్మానాలు (అనుబంధం -1)

6. సభా కార్యక్రమం (కొనసాగింపు)

------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## గురువారం, మార్చి 15వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాలను చర్చకు అనుమతించుట గురించి

MR. SPEAKER: I hope we will go on with the business of the day today. I have received Adjournment Motions today.

("** • మంత్రులను తొలగించాలి " అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు సభలోకి ప్రవేశించారు)

We are all waiting to welcome you.

SRI P.ASHOK GAJAPATHI RAJU(Vizianagaram): Very kind of you Sir. We could not wish you good morning.

MR.SPEAKER: Very good morning. I have received Adjournment Motions today.

1. Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the need for payment of compensation to those who were affected by fire accident in Nagole and Gundla Pochampalli is disallowed.
2. Adjournment Motion given notice of by Sri Julakanti Rangareddy Garu regarding the need for allotment of INO Mines to Visakhapatnam Steel Plant is also disallowed.

( ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు పోడియం వద్దకు వచ్చి "** మంత్రులను తొలగించాలి " " అక్రమ జీవోలిచ్చిన ఆరుగురు మంత్రులను తొలగించాలి " అంటూ నినాదాలు చేశారు)

• Expunged as ordered by the Chair.

At least today let us take up the question hour. We have lost 3 days. మూడు రోజుల నుండి మనం సభా సమయాన్ని దీని కోసం ఉపయోగించుకున్నాము. దయచేసి సహకరించండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు): (మైక్ లేకుండా) నిన్న డిప్యూటి స్పీకర్ గారు ఛైర్‌లో ఉన్నప్పుడు అశోక్ గజపతి రాజు గారు మాట్లాడుతుంటే మూడు సార్లు మైక్ ఇచ్చి కట్ చేశారు. మేము ** • మంత్రులను తీసి వేయమంటున్నాము. 26 జీవోలకు సంబంధించిన నోట్ ఫైల్స్‌ను సభలో పెట్టమంటున్నాము.

మిస్టర్ స్పీకర్ : మీరందరూ సహకరించండి. ఏ సందర్భంలో అయినా సరే, ఏ రూపంలో అయినా ఈ విషయం గురించి చర్చకు తీసుకురండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : (మైక్ లేకుండా) మేము మాట్లాడుతుంటే మైక్స్ కట్ అవుతాయి. మంత్రులు మాట్లాడుతుంటే కట్ అవ్వవు.

MR. SPEAKER: Question No. 141(4997) is postponed. Question No.142(5463) is also postponed. We will come back to Question No.143(4680) which is also postponed. On Question No.144(4937), I will come back again. Let us begin with Question No.145(4555).

## నక్షత్రపు గురుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### విద్యార్థులకు ధ్రువపత్రాల జారీ

ప్రశ్న నెం. 145(4555)

సర్వశ్రీ/శ్రీమతి జి. రామానాయుడు (మాడుగుల), ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి), టి.వి. రామారావు (కొవ్వూరు), కె.ఎస్. రత్నం (చేవెళ్ల), సుమన్ రాథోడ్ (ఖానాపూర్), జి. జైపాల్ యాదవ్ (కల్వకుర్తి) – గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస, యు.ఎల్.సి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ. కుల, ఆదాయ, నివాస ధృపపత్రాలను జారీ చేయడంలో తీవ్రమైన జాప్యం కారణంగా, కళాశాలల్లో ప్రవేశాలను పొందే సందర్భంలో విద్యార్థులు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్న విషయం వాస్తవమేనా,

ఆ. అట్టి ధృవపత్రాల జారీకి కాలపరిమితిని నిర్ణయించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా,

• Expunged as ordered by the Chair.

ఇ.	అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్య ఏమిటి?

**రెవెన్యూ, సహాయ, పునరావాస, యు.ఎల్.సి శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి):**

అ.	లేదండీ

ఆ.	12-5-1997 తేదీ గల సాంఘిక సంక్షేమ (జె) శాఖ జిఓఎంఎస్ నెం. 58 ప్రకారం, కుల, స్థానిక, పుట్టిన తేదీ ధృవపత్రాలను జారీ చేయడానికి కాలపరిమితిని 30 రోజులుగా నిర్ణయించడమయింది. ఆదాయ, నివాస ధృవపత్రాలకు కాలపరిమితిని 7 రోజులుగా నిర్ణయించాలనే ప్రతిపాదన ఉన్నది.

ఇ.	నిర్ణీత సమయంలోగా, అన్ని చట్టపరమైన ధృవపత్రాలనూ జారీ చేయడానికి ఉద్దేశించిన మీ సేవ ప్రాజెక్టును, చిత్తూరు జిల్లాలో పైలెట్ ప్రాతిపదికన అమలుచేయడం జరుగుతున్నది. ఈ ప్రాజెక్టును 31-3-2012 నాటికి అన్ని జిల్లాల్లోను అమలు చేసేందుకు ప్రణాళికను రూపొందించడమయింది.

(INTERRUPTIONS )

MR.SPEAKER: It is your question. మీ సభ్యులు వేసిన ప్రశ్నే ఇది. దయచేసి సహకరించండి. Let the question hour go on.

("ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం - ** • రాజ్యం, ** రాజ్యం ", " అక్రమ జీవోలిచ్చిన మంత్రులను బర్తరఫ్ చేయాలి "అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు ఈ సందర్భంగా నినాదాలు చేశారు)

దయచేసి సహకరించండి. మనం ఈ వారం అంతా కూడా సమయాన్ని వృధా చేసుకుంటున్నాము. రైతుల అంశం పైన, విద్యుత్ అంశం పైన చర్చించుకోవాలి. You must co-operate.

(INTERRUPTIONS)

కనీసం క్వశ్చన్ అవర్‌ని, జీరో అవర్‌ని జరగనివ్వండి.

(INTERRUPTIONS CONTINUED)

• Expunged as ordered by the Chair.

The House is adjourned for fifteen minutes.

(The House then adjourned at 9.09 a.m.)
ఉ.9.50

**(The House Re-assembled at 9.57 a.m. with the Hon'ble Speaker in the Chair)**

## సభా కార్యక్రమం

(తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER: I thought atleast now you will co-operate. కనీసం ఇప్పుడైనా సభ నడవడానికి సహకరించండి.

(అంతరాయం)

("అక్రమ జీవోలు ఇచ్చిన ఆరుగురు మంత్రులను బర్తరఫ్ చేయాలి", "** • దుర్వినియోగానికి పాల్పడిన ఆరుగురు మంత్రులను బర్తరఫ్ చేయాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

(అంతరాయం)

MR.SPEAKER: I request all the Members to please co-operate**.** దయచేసి సహకరించండి.

("26 జీవోల ఫైళ్లను సభలో పెట్టాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయచేసి మీరు సహకరిస్తే జీరో అవర్ టేకప్ చేసి సభ్యులందరికీ మనం అవకాశం కల్పించవచ్చు. కనీసం జీరో అవర్ చేపడదాం.

("** బాబోయ్ ** " అని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

• Expunged as ordered by the Chair.

MR.SPEAKER: I request all the Members to please co-operate. దయచేసి గౌరవసభ్యులను కోరేదేమంటే, మీరు ఈ విధంగా స్లోగన్స్ చేయకూడదండీ. Please don't raise slogans in the House. This type of slogans in the House is very unfortunate. You can participate in the discussion. You must co-operate for the House to run properly**.** It is not appropriate.

("** బాబోయ్ ** " అని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

The chair is helpless. Repeatedly**,** I am appealing to you to please co-operate**.** దయచేసి మీరు సహకరించండి. సభా సమయాన్ని వృథా చేసుకోవద్దు.

ఉ.10.00

(తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

శ్రీ డి.శ్రీధర్ బాబు (శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, మూడు రోజుల నుంచి వారు ఒక్కటే విషయం మీద పట్టుబట్టి కూర్చున్నారు. మేము పాయింట్ ఆఫ్ లా చెప్పాం. లీగల్ పొజిషన్ చెప్పాం. ఆ విషయంలో ఏదీ లేదని అనేక సార్లు చెప్పడం జరిగింది. మా గౌరవ సభ్యుల క్వశ్చన్స్ ఉన్నాయి. వారి గౌరవ సభ్యుల క్వశ్చన్స్ కూడా ఉన్నాయి. జీరో అవర్ జరపవలసిన అవసరం ఉంది. సభ్యులందరూ మూడు రోజుల నుంచి క్వశ్చన్ అవర్ జరుగుతుందని వెయిట్ చేస్తున్నారు. ఈరోజైనా వాళ్ల నియోజక వర్గానికి సంబంధించి గానీ, వాళ్ల జిల్లాలకు సంబంధించి గానీ ఏదైనా పాలసీ ఇస్యూ పైన మాట్లాడే అవకాశం దొరుకుతుందని సభ్యులందరూ చూస్తున్నారు. దయచేసి మేము వాళ్లను(టిడిపి సభ్యులను) సహకరించమని కోరుతున్నాం. వాళ్లల్లో సీనియర్ సభ్యులున్నారు. పదే పదే ఈ విధంగా మంత్రులపై వారు మాట్లాడే పదాలు, వారు ఉపయోగించే ఆ విధమైన పదాలను ఉపసంహరించుకోవాలని, స్లోగన్స్ ఇవ్వడం సరి కాదని కోరుతున్నాను. We are in the august House. ఆ విధంగా వారు బిహేవ్ చేయడం వారికి శోభనివ్వదు. దయచేసి వారిని కోరుతున్నాను ఏ ఎలిగేషన్ లేకుండా ఈ విధంగా మాట్లాడటం సరికాదు. దయచేసి వారిని సహకరించమని కోరుతున్నాను. We have to take up the demands. పవర్ ఇస్యూ ఉంది, అగ్రికల్చర్ ఇస్యూ ఉంది, కరువు గురించి మాట్లాడాల్సి ఉంది. గత మూడు రోజుల నుంచి మేము కూడా వెయిట్ చేస్తున్నాం. దయచేసి వారిని సహకరించమని కోరుతున్నాను.

MR.SPEAKER: It is also my appeal to please go back to your seats. మీ స్థానాలకు మీరు వెళ్లండి. సభను నడుపుకుందాం దయచేసి సహకరించండి. All the questions are postponed.

(పోడియం వద్ద టిడిపి సభ్యులు నినాదాలు కొనసాగించారు)

## 2012-13 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ (బడ్జెట్) పట్టిక గ్రాంట్ల కొరకు అభ్యర్థన

I request the Minister for Roads and Buildings Sri Dharmana Prasada Rao Garu to move Demand No. 11.

("ధర్మాన కాదు,**• " అని టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు)

Minister for Roads and Buildings ( Sri Dharmana Prasada Rao) : I beg to move –

" That the Government be granted a sum not exceeding Rs. 5012, 01, 46, 000/- under Demand No. XI (11) – Roads, Buildings and Ports."

Minister for Roads and Buildings (Sri Dharmana Prasada Rao) Sir, on behalf of the Minister for Major and Medium Irrigation I beg to move –

"That the Government be granted a sum not exceeding Rs. 21160, 84, 37, 000/- under Demand No. XXXIII (33)—Major and Medium Irrigation."

Minister for Roads and Buildings ( Sri Dharmana Prasada Rao): Sir, on behalf of the Minister for Minor Irrigation, APSIDC and Ground Water Development, I beg to move –

"That the Government be granted a sum not exceeding Rs. 2870, 21, 34, 000/- under Demand No. XXXIV (34) – Minor Irrigation."

## కోత తీర్మానాలు (అనుబంధం -1)

MR. SPEAKER : Demand Nos. 11, 33 and 34 have been moved. Cut Motions from 357 to 488 are deemed to have been moved.

The House is adjourned for fifteen minutes.

(The House then adjourned at 10.09 a.m.)

• Expunged as ordered by the Chair.

ఉ.11.10

(The House re-assembled at 11.14 A.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

## సభా కార్యక్రమం (కొనసాగింపు)

(సభ ప్రారంభమైన వెంటనే టిడిపికి చెందిన శాసన సభ్యులు కొందరు నమస్కారం సార్ అంటూ తమ స్థానాలను విడిచి పోడియం వద్దకు రాసాగారు)

MR. SPEAKER: You didn't expect me to come.

శ్రీ డి. నరేంద్రకుమార్ః స్పీకర్ గారిని కూడా నమ్మలేని ప్రభుత్వం రాజీనామా చేయాలి.

(** • మంత్రులను బర్తరఫ్ చేయాలి ... ** పాల్పడిన ఆరుగురు మంత్రులను బర్తరఫ్ చేయాలి... అక్రమ జీఓలిచ్చిన ఆరుగురు మంత్రులను బర్తరఫ్ చేయాలి... 26 జీఓల తాలూకు ఫైళ్లను సభలో పెట్టాలి ' అంటూ టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః మీ కోరిక మేరకే షార్ట్ డిస్కషన్ అలౌ చేశాము. కనీసం షార్ట్ డిస్కషనైనా మనం మొదలు పెట్టుకుందాం. దయచేసి సహకరించండి. విద్యుత్‌పైన, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైన మనం షార్ట్ డిస్కషన్ టేకప్ చేద్దామండీ.

శ్రీ చిన్నం రామకోటయ్యః కాదు సార్. మీక్కూడా ఫైల్స్ అడిగే హక్కు లేదా సార్? మీరు గవర్నమెంట్‌కు ఆర్డర్ ఇవ్వొచ్చు కదా సార్.

శ్రీ జె. వెంకటరమణః సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు సార్.

(ఈ దశలో 'అక్రమ జీఓలిచ్చిన ఆరుగురు మంత్రులను బర్తరఫ్ చేయాలి ' అంటూ టిడిపి సభ్యులు తిరిగి నినాదాలు చేస్తుండగా, అధికార పక్షానికి చెందిన సభ్యులు కొందరు తమ స్థానాల వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు.)

• Expunged as ordered by the Chair.

MR. SPEAKER: No. No. I understand your anxiety. But, please don't react like that. దయచేసి కూర్చోండి. Please sit down. Let's run the House. సభను సజావుగా జరుపుకోవడానికి మనం ప్రయత్నం చేద్దాం. దయచేసి సహకరించండి.

('జీఓల ఫైళ్లను సభలో పెట్టాలి' అంటూ టిడిపి సభ్యులు పదేపదే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER: Can I request the Floor Leaders to come to my Chambers for a meeting?

The House is adjourned for half an hour.

(The House then adjourned at 11.16 A.M)

మ.12.40

**(విరామనంతరం సభ ఉ.గం.12.43 లకు సమావేశమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

## సభా కార్యక్రమం (కొనసాగింపు)

(సభ ప్రారంభమైన వెంటనే తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్దకు చేరుకొని ' ** • మంత్రులను తొలగించాలి ' ' 26 జీఓల ఫైళ్లను సభలో పెట్టాలి ' అనే పేపర్ ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ ః దయచేసి కూర్చోండి. Please sit-down.

(అంతరాయం)

Narendra Kumar garu, you are the Whip of your party. Please ask your members to resume their seats. Please. నరేంద్ర గారూ.. మీ సభ్యుల్ని కూర్చోమని చెప్పండి. Please take your seat. దయచేసి కూర్చోండి.

• Expunged as ordered by the Chair.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ' ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం – ** రాజ్యం ** రాజ్యం ' అంటూ నినాదాలు చేయసాగారు)

MR.DEPUTY SPEAKER: Legislative Minister garu can you make an appeal?

శ్రీ డి.శ్రీధర్ బాబు ః అధ్యక్షా, వారు 26 జీఓలకు సంబంధించిన ప్రస్తావన తీసుకొస్తున్నారు. ఆ 26 జీఓలను కూడా గవర్నమెంటు స్పష్టంగా ట్రాన్స్‌పరెంట్ విధానంతో వెబ్‌సైట్‌లో ఉంచింది. కంప్యూటర్ ముందు కూర్చుంటే ఆ 26 జీఓలను కూడా వారు చూడొచ్చు. రెండవది, సుప్రీంకోర్టు చెప్పిన రెండు పదాలు – ఇష్యూ నోటీస్ అని. నోటీసు ఏవరెవరికి వస్తుందో, ఆ ప్రస్తావన వచ్చినప్పుడు, నోటీసులు ఎవరెవరికి అందుతాయో ఆ రోజు సభకు తెలియజేస్తాము. తదుపరి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవాలన్నా కూడా మేము ఆలోచన చేయడం జరుగుతుంది, సభ దృష్టికి, ప్రజల దృష్టికి కూడా తీసుకురావడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపు నుంచి ఇంత స్పష్టంగా చెబుతున్నప్పటికీ, వారు 26 జీఓల విషయమే ప్రస్తావిస్తున్నారు. ఆ జీఓలు రాష్ట్ర ప్రజానీకానికి గవర్నమెంటు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి, ఈ రోజు చూసుకోవచ్చు. వారు అదే విషయాన్ని సభలో అడుగుతున్నారు. వాటి విషయంలో స్పష్టంగా చెబుతున్నాము. మూడు రోజుల నుండి వేచిచూస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం తరపున మేము స్పష్టంగా క్లారిటీగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి గురించి చెబుతున్నాము. సుప్రీంకోర్టు ఇచ్చిన రెండు పదాల జడ్జిమెంటు మీద రాజకీయం చేస్తున్నారు. ఇష్యూ నోటీస్ అనే పదాలకి సంబంధించి ఎవరికి నోటీసు అందుతుందో మేము కూడా వేచి చూస్తున్నాము. నోటీసు ఎవరెవరికైతే అందుతుందో అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆ విషయం ప్రస్తావన చేయడం జరుగుతుంది. We will enlighten the House. రాష్ట్ర ప్రభుత్వం కూడా తదుపరి చర్యలు ఏ విధంగా తీసుకోవాలో తప్పకుండా తీసుకుంటుంది. ఈ రోజు కేవలం ఆ రెండు పదాలను పట్టుకొని ఒకప్రక్కన అధికారుల గురించి మరోప్రక్కన కొంత మంది మంత్రుల గురించి ఈ విధంగా మాట్లాడటం సరికాదని చెబుతున్నాను. దయచేసి కోఆపరేట్ చేయమని కోరుతున్నాను. ఇప్పటికే మూడు రోజుల సభా సమయం వృధా అయిపోయింది. ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలు ఉన్నాయని వారు చెబుతున్నారు. ఆ సమస్యలను ఏ విధంగా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేస్తుందనే విషయాలను చెప్పవలసిన ధర్మం మా పైన ఉంది. మాకు రైట్ ఉంది, రెస్పాన్స్‌బులిటీ ఉంది. వారు లెవనెత్తే ప్రతి ఒక్క అంశం పైన కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను తెలియజేయాలి. మరొక్కసారి చెబుతున్నాను, విద్యుత్ పైన, వ్యవసాయం పైన, ప్రత్యేకంగా ఈ రోజు రాష్ట్రంలో ఉన్న కరువు పరిస్థితుల పైన రాష్ట్ర ప్రజానీకానికి ఒక మంచి సందేశాన్ని, అదే విధంగా తీసుకోవాల్సిన చర్యల గురించి, ఏ విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందనే విషయాలను తెలియజేయాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. దయచేసి కోఆపరేట్ చేయమని వారిని కోరుతున్నాను. వారు వారి సీట్లలోకి వెళ్లి కూర్చున్నట్లయితే, next course

of business మిగిలిపోయిన విద్యుత్ పరంగా నడుస్తున్న షార్ట్ నోటీసు అంశం కంప్లీట్ చేసుకుందాం. దయచేసి కోఆపరేట్ చేయమని తమరి ద్వారా వారిని కోరుతున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ' ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం – ** • రాజ్యం** రాజ్యం ' అంటూ నినాదాలు చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః దయచేసి కూర్చోండి. Please sit-down. Narendra Kumar garu, kindly go back to your seats.

The House is adjourned to meet again tomorrow at 9.00 a.m tomorrow.

**(The House then adjourned at 12-50 PM to meet again at 9-00 AM on Friday, the 16th of Mach 2011)**

• Expunged as ordered by the Chair.